కార్యకర్తలకు అండగా ఉంటాం

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జూన్ 2 : బీఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన రేకల పాపయ్య ఇటీవల ప్రమాద బారిన పడి మృతి చెందాడు. ఆయనకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో రూ.2లక్షల బీమా చెక్కు మంజూరైంది. సంబంధిత చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మృతుడి భార్య పూలమ్మకు అందజేసి మాట్లాడారు. పార్టీలో పని చేసే వారికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో రేకల భిక్షం, పులిగిల్ల వెంకన్న, మేడబోయిన అంజనేయులు, పెంజర్ల ముత్తయ్య, శేఖర్‌రెడ్డి, రేకల సాయి, శ్రవణ్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఇస్లావత్‌తండాలో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న తండావాసులు

త్రిపురారం, జూన్ 2: మండలంలోని ఇస్లావత్ తండాలో పరిధిలోని డొంక తండాలో శనివారం రాత్రి గణపతి అభయాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో హనుమాన్ జయంతి వేడుకలను ఇస్లావత్ చినగోపాల్, ఇస్లావత్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ హరిప్రియ సంయుక్తంగా 150 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తండా వాసులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, జూన్ 2 : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003- 04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 20 యేండ్ల తర్వాత కలిసిన మిత్రులు ఒకే వేదికపై కలవడంతో ఆప్యాయంగా పలకరించుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో ఉన్న విద్య విధానం ఇప్పుటి విద్య విధానంలో చాలా వ్యత్యాసం ఉందని గతంలో టీచర్స్ అంటే పేరెంట్స్ కు టీచర్స్ కు భయంలా ఉండేదని ఉపాధ్యాయుడు చెప్పిందే బ్రహ్మ వాక్కుగా పరిగణించే వారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అప్పుడు హెచ్ఎంగా పనిచేసిన సుధాకర్ రావు, ప్రస్తుత హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి ,గోవర్ధన్ చారి, అచ్యుత్ రెడ్డి, చంద్రశేఖర్, జనార్దన్ రెడ్డి, గురువారెడ్డి, రమేశ్, రాధా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మిర్యాలగూడ, జూన్ 2 : పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో 2003-06 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలుసుకున్నారు. వారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం చేసి జ్ఞాపిక ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ వున్నా హరిప్రసాద్, అధ్యాపకులు తమ్మడబోయిన వేణు, వెంకటేశ్వర్‌రావు, సోమిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, విద్యార్థులు బంటు నాగరాజు, నరేశ్, గోవింద్, జహంగీర్, సైదులు, సమీర్, రాణా ప్రతాప్, అరుణ, నాగలక్ష్మీ, జాకియా, ఫౌజియా, రమ్య, విజయలక్ష్మి, లావణ్య, అండాలు, శ్వేత, మోహన్‌లక్ష్మీ, అజయ్, రాంబాబు, సైదా, రాఘవేంద్ర, ఇంద్రసేనారెడ్డి, హనుమంతు, రాకేశ్, అజయ్, నరేశ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక

చిట్యాల, జూన్ 2 : మున్సిపల్ కేంద్రంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థిని నెక్కంటి సాయి జస్వంతి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తెలిపారు. మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన జస్వంతి ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన 47వ జీనియర్ త్రో బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 6 నుంచి 8వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని రాము వివరించాడు. జస్వంతిని ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్, త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం శ్రీరంగం, వ్యాయామ ఉపాధ్యాయుడు రాము, గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణాఅనిల్‌కుమార్ రెడ్డి, డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ గోవర్ధన్ అభినందించారు.

మేడారంలో ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 2 : మండలంలోని మేడారం గ్రామంలో నల్లగొండ పట్టణంలోని సూర్య , రివర్ నిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు పాల్వాయి వెంకట్ రెడ్డి 150 మంది రోగులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	మాడ్గులపల్లి: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	పోచంపల్లి: 9182777638

నకిరేకల్ : పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు



నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

ఆవిర్భావ సంబురాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అన్ని మండలకేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి, అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

–నమస్తే తెలంగాణ న్యూస్ నెట్ వర్క్

నల్లగొండ తానీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తానీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ గౌస్ ఆలీ, ఏఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి , అధికారులు

దేవరకొండరూరల్ :ఇద్దంపల్లిలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న మాజీ సర్పంచ్ సరితాశ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సైదమ్మారఘు.

పీఏపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

మిర్యాలగూడ మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపీపీ నూకల సరళ, సిబ్బంది

హాలియాలో తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిప్పర్తి: జెండాకు వందనం చేస్తున్న తానీల్దార్ స్వప్న, పాల్గొన్న ఎంపీపీ విజయలక్ష్మి

నార్కట్‌పల్లి : తానీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు

చిట్యాల : మున్సిపాలిటీ వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

మిర్యాలగూడ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, సిబ్బంది

అడవిదేవులపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ బాలాజీనాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు

గుడిపల్లి తానీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తానీల్దార్ ప్రశాంత్ రావు

శాలిగౌరారం : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

కనగల్ ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కరీంపాషా, అధికారులు

నకిరేకల్ : మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, పక్కన కమిషనర్ బాలయ్య

కట్టంగూర్ : కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తానీల్దార్ ప్రసాద్

ఎంజీయూలో జెండా ఆవిష్కరించిన ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ అంజిరెడ్డి

దేవరకొండ : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ ఆలంపల్లి నర్సింహ

కొండమల్లేపల్లి : గ్రామపంచాయతీ కార్యాలయంలో..

గుర్రంపోడ్ : కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, సిబ్బంది

త్రిపురారం ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేములపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ పుట్టల సునీత

పెద్దవూర, నిడమనూరు తానీల్దార్ కార్యాలయాల్లో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, సిబ్బంది

మునుగోడు తానీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తానీల్దార్ నరేందర్, అధికారులు, సిబ్బంది

డిండిలో తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నందికొండ: మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్

PUBLIC NOTICE

The General public is hereby informed that my client **SYMPHONY PHARMA LIFE SCIENCES PVT. LTD.**, Rep. by **Sri.NAGESHWAR REDDY GOURAVARAM** S/o. Sri. BUCHI REDDY GOURAVARAM, aged about 50 years, Occupation: Business, Resident of Plot No.7/A, Biotech Park, Phase-II, Genome Vally, Kolthur(V), Shamirpet(M) Medchal District -500101, Telangana, is intend to Purchase the Property.
Schedule of the Property: All that piece and parcel of the Agricultural Land bearing Survey No.229ఉ/2, admeasuring AC.0.10 Guntas, Survey No.231ఇ admeasuring Ac.0.26 Guntas, Survey No.236 ఆ/1, admeasuring Ac.0.16 Guntas, Survey No.237ఉ/1/1, admeasuring Ac.0.28 Guntas, Survey No.237ఉ /1/2, admeasuring Ac.1.00 Guntas and Survey No.237ఉ/2, admeasuring Ac.1.00 Guntas hence, Total admeasuring Ac.4.00 Guntas situated at Jiblakpally Village, Bhoodan Pochampally Revenue Mandal, Yadadri Bhuvanagiri District and bounded by NORTH: 40' wide Road, SOUTH: Dharmojigudem village boundary, EAST: Samvidha Pharma Chem Private Limited and WEST: Abyudaya Farms. from:
1. Sri.VADAPALLI SATYANARAYANA RAJU S/o. Sri. VADAPALLI KRISHNAM RAJU,
2. Smt. PENMATSA SATYAVATHI W/o. PENMATSA VENKATESWARA RAJU, **&**
3. Sri. P YESHWANTH KUMAR RAJU S/o. VENKATESWARA RAJU and paid substantial amount towards earnest money as a part of sale consideration.
Any person/s having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within **SEVEN DAYS** from this date failing which our client shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.
L.VISHNU PRASAD, Advocate,
H.No.16-11-627/7, Gaddiannaram,
Dilsukhnagar, Hyderabad.
Cell No:9912397113